ఇందిరా మహిళ శక్తిని సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు

అడవిదేవులపల్లి, జూలై 24: ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే సహకారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోని అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండల మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరంతర పొదుపు–నిరంతర అప్పు చెల్లింపు –క్రమం తప్పని సమావేశాల నిర్వహణ ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించ గల్గుతారని అన్నారు. డీఆర్‌డీఏ నాగిరెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలో 13 రకాల కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. అలాగే పీహెచ్‌సీని సందర్శించి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఆర్‌డీఏ అదనపు పీడీ శారద, ఎంపీడీఓ కరుణాకర్‌రావు, ఏపీ ఎం శేషయ్య, విజయకుమారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

కేజీబీవీకి ప్రహరీ నిర్మించాలని వినతి

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావుకు ఆయన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ ఉన్నారు.

రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రామాణికం కాదు

- డీఏఓ శ్రవణ్‌కుమార్

సమావేశంలో పాల్గొన్న డీఏఓ శ్రవణ్‌కుమార్

దామరచర్ల, జూలై 24: ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదని డీఏఓ శ్రవణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఏర్పాటు చేసిన రుణమాఫీపై అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తీసుకొన్న రూ. 2 లక్షల వరకు రుణమాఫీని చేసేందుకు సిద్ధం చేసిందన్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న వ్యవసాయ రుణాలకు మాఫీ వర్తిస్తుందన్నారు. మాఫీ అయిన రైతులు బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలను రెన్యువల్ చేసుకోవాలన్నారు. దీనితో పాటుగా కొత్తగా పాసుపుస్తకాలు వచ్చిన 18 నుంచి 59 ఏండ్లలోపు రైతులు ఆగస్టు, 2024 వరకు బీమా కోసం ఏఈఓల వద్ద దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతులకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ కల్యాణచక్రవర్తి, ఏఈఓలు పార్వతి, రమేశ్, నాగమణి తదితరులున్నారు.

పాఠశాలల్లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- డీఈఓ భిక్షపతి, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి

అదనపు తరగతుల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఈఓ భిక్షపతి

కొండమల్లేపల్లి, జూలై 24 : పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఈఓ భిక్షపతి అన్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని పాఠశాలకు ప్రత్యేక అధికారిగా జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డిని నియమించడంతో బుధవారం వారు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతులు, మూత్ర శాలలను,పీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు కలిగి పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని అన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందజేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, హెచ్ఎంరమావత్ నాగేశ్వర్ రావు, వైద్యాధికారి ఉషారాణి, ధూదిపాల శ్రీధర్‌రెడ్డి, డీఈ జీవన్‌సింగ్, మంగ్యానాయక్, రమావత్ రమేశ్‌బాబు, పాల్గొన్నారు.

నీటిని తరలిస్తున్న పట్టించుకోకపోవడం దురదృష్టకరం : సీపీఐ

మిర్యాలగూడ, జూలై 24: నాగార్జునసాగర్ ఎడమకాల్వ ద్వారా తాగునీటి సాకుతో అక్రమంగా ఖమ్మం జిల్లా పాలేరుకు తరలిస్తున్న జిల్లా మంత్రులు పట్టించుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం ఆయన సాగర్ ఎడమకాల్వను పరిశీలించి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకర్గ వ్యాప్తంగా చెరువులు ఎండిపోయినప్పటికీ నల్లగొండ జిల్లా మంత్రులు స్పందించకుండా అధికారులను తూముల వద్ద కాపలా పెట్టి మరీ జిల్లా రైతుల నోట్లో మట్టి కొట్టి ఖమ్మం జిల్లాకు నీటిని తరలించుకెళ్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు.

కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ నాయకులు వల్లంపట్ల వెంకన్న ఉన్నారు.

లారీ ఢీ కొని మహిళ మృతి

చిన్ని (ఫైల్)

కొండమల్లేపల్లి, జూలై 24 : రోడ్డు దాటుతుండగా లారీ ఢీ కొని ఓ మహిళ మృతి చెందింది. ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలకు వెళ్తే.. మండలంలోని రామునిగుండ్ల తండా గ్రామానికి చెందిన రమావత్ చిన్ని (42) సాయంత్రం తండా నుంచి దర్వేశిపురంలో బంధువుల జన్మదిన వేడుకలకు పాల్గొనేందుకు బయల్దేరింది. ఈ క్రమంలో కొండమల్లే పల్లి అంబేద్కర్ చౌరస్తా నుంచి నల్లగొండ రోడ్డు వెళ్తున్న రోడ్డు దాటుతుండగా జడ్చర్ల నుంచి కోదాడ వెళ్తున్న లారీ స్థానిక చౌరస్తా మూలమలుపు వద్ద సాగర్ రోడ్డుకు మళ్లే క్రమంలో లారీ వెనుక భాగం టైర్ కిందపడడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం 108లో దేవరకొండలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. భర్త రాంచంద్రు ఫిర్యాదు మేరకు లారీ, డ్రైవర్ పోలీసుస్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గోవులను తరలిస్తున్న డీసీఎం పట్టివేత

కొండమల్లేపల్లి, మే 24 : గోవులను తరలిస్తున్న డీసీఎంను మండలకేంద్రంలో బుధవారం పోలీసులు పట్టుకున్నారు. స్థానిక చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఏలూరు నుంచి హైదరాబాద్‌లోని తుక్కుగూడకు డీసీఎంలో తరలిస్తున్న 70 ఆవులను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డీసీఎం యజమాని సంతోష్‌పై కేసు నమోదు చేశారు. డీసీఎంలోని ఆవులను వేరే వాహనంలో చండూరులోని యుగ తులసీ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

దేవరకొండలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నకిరేకల్ :కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్

మిర్యాలగూడ : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి.

హైదరాబాద్‌ను ఐటీ కేరాఫ్‌గా మార్చిన ఘనత కేటీఆర్‌దే

- జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, జూలై 24 : ఐటీ రంగానికి కేరాఫ్‌గా హైదరాబాద్ మార్చిన ఘనత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కే దక్కుతుందని జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కేక్ కట్ చేశారు. అనంతరం రవీంద్రకుమార్‌తో పాటు జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఐటీ రంగానికి వన్నె తెచ్చిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలీ, కటికం సత్తయ్య గౌడ్, తండు సైదులు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, చీర పంకజ్ యాదవ్, మాలె శరణ్యారెడ్డి, జమాల్ ఖాద్రి, కరీంపాషా, కొండూరు సత్యనారాయణ, బక్క పిచ్చయ్య, దేప వెంకట్ రెడ్డి, కందుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

❖ చందంపేట(దేవరకొండ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదినం సందర్భంగా దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నివాసంలో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, యాసాని రాజవర్ధన్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉజ్జిని విద్యాసాగర్, ముక్కమల బాలయ్య, ఆరెకంటి రాములు, వేముల రాజు, జర్పుల లోక్యనాయక్, పొలగోని సత్యనారాయణ, ఇద్దయ్య, పొట్ట మురళీ, బొడ్డుపల్లి కృష్ణ, తులసిరాం, వడ్త్య బాలు, జానిబాబా, లింగంయాదవ్, నవీన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

❖ చందంపేట : మండలంలోని పోలేపల్లి స్టేజి వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తరి గోవర్ధన్, మాజీ సర్పంచ్ పెద్దులు, నాగిళ్ల రాఘవేందర్, గోపి, ఆంజనేయులు, నర్సింహ,శ్రీను లక్ష్మయ్య పాల్గొన్నారు.

❖ నకిరేకల్/నార్కట్‌పల్లి: నకిరేకల్ బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద వచ్చిందని ఒక్క ట్విట్ చేస్తే అర్ధరాత్రి కూడా స్పందించే మానవతావాది కేటీఆర్ అని కొనియాడారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సోమ యాదగిరి, నడికుడి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాచకొండ వెంకన్న, గుర్రం గణేశ్, కౌన్సిలర్ పల్లె విజయ్ నార్కట్‌పల్లిలో బీ యానాల అశోక్ రెడ్డి, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, దోసపాటి విష్ణుమూర్తి, దుబ్బాక శ్రీధర్, వాజిద్, బొబ్బలి మల్లేశ్ పాల్గొన్నారు.

❖ శాలిగౌరారం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్న గౌడ్, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, జెర్రి పోతుల చంద్రమౌళిగౌడ్, నథానియల్, చిర్రబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

❖ చిట్యాల: చిట్యాలలో బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొన్నం లక్ష్మయ్య, శేపూరి రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయకులు మెండే సైదులు, రుద్రవరం యాదయ్య, కన్నబోయిన శ్రీశైలం, కోనేటి ఎల్లయ్య, రమేశ్‌రెడ్డి, జిట్ట శేఖర్, కృష్ణ, సాయి రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

❖ మిర్యాలగూడ: స్థానిక రెడ్డికాలనీలోగల బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, ఆంగోతు లలితాహతీరాంనాయక్, పాలుట్ల బాబయ్య, చౌగాని భిక్షంగౌడ్, ఎండీ. ఇలియాస్ పాల్గొన్నారు.

❖ కట్టంగూర్ : మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, నాయకులు మంగదుడ్ల వెంకన్న, పెద్ది బాలనర్సయ్య, వడ్డె సైదిరెడ్డి, బెల్లి సుధాకర్, పనస సైదులు, రెడ్డిపల్లి మనోహర్, అంతటి శ్రీను, పోగుల నర్సింహ, రాజకొండ యాదయ్య, దాసరి సంజయ్ పాల్గొన్నారు.

❖ మాల్ : చింతపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలోఅంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు వింజమూరి రవి, నట్వగిరిధర్, అశోక్, అక్రమ్ యాదవ్, మర్రు రామారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

❖ పెద్దఅడిశర్లపల్లి: మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు ఈసందర్భంగా మండలం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, నాయకులు అంజిరెడ్డి, సుధాకర్‌గౌడ్, మహేందర్,శ్రీనివాస్, రవి కుమార్, నరేందర్ పాల్గొన్నారు.

❖ గుర్రంపోడు : మండలకేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశంగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మునికుంట్ల రాజేశ్‌రెడ్డి ,పాశం వేణు, కూనూరు సైదిరెడ్డి, శేతరాశి యాదగిరి, మల్లోజు శ్రీనివాస్ చారి,మల్లోజు నాగార్జున చారి, జాల మల్లేశం,మేకల నాగిరెడ్డి పాల్గొన్నారు.

❖ హాలియా : హాలియాలోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ నివాసంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాదం సంపత్‌కుమార్ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణాధ్యక్షుడు వడ్డే సతీశ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండల్, ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురబి రాంబాబు, శ్రీనివాస్ ఆవుల సైదులు, సైదాచారి, ఎల్లయ్య పాల్గొన్నారు.

❖ మునుగోడు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పగిళ్ల సతీశ్, పోలగోని సైదులు గౌడ్,ఈద శరత్‌బాబు, మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, మందుల బీరప్ప, పూల వెంకటేశం, నందిపాటి వెంకన్న, మదనబోయిన పరమేశ్, యడవెల్లి సురేశ్, దోటి కర్ణాకర్, జక్కలి లింగస్వామి, ఐతగోని విజయ్ పాల్గొన్నారు.

❖ తిరుమలగిరి(సాగర్): బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నెల్లికల్ అర్బన్ పార్క్‌లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో నాయకులు పగడాల పెద్దిరాజు, మేకపోతుల కార్తీక్‌గౌడ్, షేక్ ఖాసీం, గుండాల కృష్ణ, దుబ్బ రమేశ్, వీరబోయిన రామరాజు, వీరబోయిన మల్లికార్జున్, కడారి ఆంజనేయు పాల్గొన్నారు.

❖ త్రిపురారం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

❖ మర్రిగూడ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్,పార్టీ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

శాలిగౌరారంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

చిట్యాలలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడలో కేక్‌ను కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కట్టంగూర్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాల్ : చింతపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేత కంకణాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

పీఏపల్లి: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గుర్రంపోడు : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి , నాయకులు

హాలియాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మునుగోడు : కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

తిరుమలగిరి(సాగర్) మొక్క నాటుతున్న నాయకులు

త్రిపురారంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ జులై 24 : విద్యుత్ లైన్ల మరమ్మతు నిమిత్తం పట్టణంలో పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్న అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు భాగ్యనగర్, వెంకట రమణకాలనీ, మారుతినగర్, సాయినందన కాలనీ, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

లారీ అసోసియేషన్ పదవులకు రాజీనామా

చిట్యాల. జూలై 24 : చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఎస్‌కే.అక్రమ్, కార్యవర్గ సభ్యులు మల్లేశం, వినోద్, ఆర్.మల్లారెడ్డి, ఊషయ్య, ఎన్. మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి తమ పదవులకు రాజీనామా చేస్తునట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లారీ లోడింగ్ సమస్యలను కార్యవర్గంలోని పెద్దలను పట్టించుకోకపోవడంతో పాటు ఓనర్స్‌ను దూషించడంతో మనస్తాపం చెంది రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

రేపు మున్సిపల్ సమావేశం

నీలగిరి, జూలై 24: నల్లగొండ మున్సిపల్ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి అధికారులు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

శాకాంబరిగా సరస్వతి అమ్మవారు

మిర్యాలగూడ, జూలై 24: మండలంలోని అవంతీపురం సరస్వతి దేవాలయంలో బుధవారం అమ్మవారు శాకాంబరిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆల య కమిటీ చైర్మన్ త్రిపురనేని శరత్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో అమ్మవారిని కూరగాయలతో అలంకరించి పల్లకితో ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామకోటేశ్వర్‌రావు, సత్యనారాయణ, జయశంకర్, రాంప్రసాద్, రామ్మూర్తి, ఆలయ పూజా రులు పరుశురాం, రాధాకృష్ణమాచార్యు లు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

కట్టంగూర్, జూలై 24 : మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన ఊట్కూరి పాపయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం పాపయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి కుటుంబ స భ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ వైస్ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నాయకులు ఉన్నారు.

పంచాయతీ రికార్డుల స్వాధీనం

త్రిపురారం, జూలై 24: మండలంలోని దుగ్గెపల్లి, కంపసాగర్ గ్రామాలకు సంబంధించి నిధుల దుర్వినియోగంపై కొన్ని రోజుల క్రితం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన ఆదేశాల మేరకు దుగ్గెపల్లి, కంపసాగర్ పంచాయతీ రికార్డులను స్వా ధీనం చేసుకున్నట్లు డీఎల్‌పీఓ రాఘవరావు తెలిపారు. అన్ని పరిశీలించిన తరువాత వివరాలు వెల్లడిస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట ఎంపీ ఓ కోడి రెక్క రాజేంద్రకుమార్ ఉన్నారు.

జంగమ్మ సేవలు మరువలేనివి : సీపీఎం

చిట్యాల, జూలై 24 : కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా నిలబడిన ఆవుల జంగమ్మ సేవలు మరువలేనివని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. మండలంలోని సుంకనపల్లి మాజీ సర్పంచ్ ఆవుల జంగమ్మ మృతదేహంపై బుధవారం ఎర్రజెండా కప్పి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిట్ట నగేశ్ ఉన్నారు.

రాచకాల్వ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నీటిపారుదల శాఖ డీఈ సత్యనారాయణ

తుర్కపల్లి వద్ద ఫీడర్ చానల్‌ను పరిశీలిస్తున్న డీఈ

శాలిగౌరారం, జూలై 24 : విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రా